తెలుగు ఉగాది మరాఠాల గుడీపడవా

షడ్రుచులతో తెలుగు ఉగాది జరిగినట్టుగానే.. నగరంలోని మరాఠాలు కూడా గుడీపడవా పర్వదినాన్ని సంబురంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగానే కొండాపూర్‌లోని సీసీఆర్‌టీ (సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ అండ్ ట్రైనింగ్) లో మహారాష్ట్రీయులు మంగళ వారం నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో ఆహ్వానించారు.

రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు.. రేపు ట్రాఫిక్ ఆంక్షలు

సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

సిటీబ్యూరో, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): ఈద్ ఉల్ ఫీతర్ (రంజాన్) సందర్భంగా గురువారం ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు మీరాలం ట్యాంక్ ఈద్గా, హాకీ గ్రౌండ్, మాసబ్‌ట్యాంక్ పరిసరాలలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలో వాహనదారులు ప్రత్యామ్నాయ రూట్లలో వెళ్లాలని సూచించారు.

- మీరాలం ఈద్గా ప్రార్థనలకు వచ్చే వారి వాహనాలను పురానాపూల్, కామాటిపుర, కిషన్‌బాగ్, బహదూర్‌పురా ఎక్స్ రోడ్స్ నుంచి అనుమతిస్తారు. ఈ సమయంలో సాధారణ వాహనదారులను బహదూర్‌పురా ఎక్స్‌రోడ్స్ నుంచి ఈద్గా వైపు అనుమతి ఉండదు. ఈ వాహనాలను బహదూర్‌పురా క్రాస్ రోడ్డు వద్ద కిషన్‌బాగ్, కామాటిపుర వైపు మళ్లిస్తారు. ఇక్కడికి వచ్చే వాహనాలు జూ పార్కు వద్ద, మసీద్ అల్హా ఓ అక్బర్‌కు ఎదురుగా ఉన్న బహిరంగ స్థలంలో పార్కింగ్ చేయాలి.
- శివరాంపల్లి, దానమ్మ హాట్స్ నుంచి ఈద్గా వైపు వచ్చే వాహనాలను దానమ్మ హాట్స్ చౌరస్తా నుంచి అనుమతిస్తారు. ఈ సమయంలో సాధారణ వాహనదారులకు ఈద్గా వైపు అనుమతి ఉండదు. ఈ వాహనాలను దానమ్మ ఎక్స్‌రోడ్స్ నుంచి శాస్త్రీపురం, ఎన్ఎస్ కుంట వైపు మళ్లిస్తున్నారు. ఈ వాహనాలకు మోడ్రన్ సామిల్ పార్కింగ్ పక్కన, ఇద్గా మైదాన్‌కు ఎదురుగా మెయిన్ రోడ్డుపై, మీరాలం ఫిల్టర్ బెడ్, మీరాలం ఫిల్టర్ బెడ్‌కు పక్కన ఉన్న ఖాళీ స్థలం, దానికి ఎదురుగా ఉన్న సుఫీ కార్స్, యాదవ్ పార్కింగ్(కార్లు) వద్ద పార్కింగ్ చేసుకోవాలి.

- కాలాపత్తార్ వైపు నుంచి ఈద్గాకు వెళ్లే వాహనాలు.. కాలాపత్తార్ లా అండ్ ఆర్డర్ పోలీస్‌స్టేషన్ నుంచి వెళ్లాలి. సాధారణ వాహనాలు పీఎస్ వద్ద నుంచి మోచీ కాలనీ, బహదూర్‌పురా, శంషీర్‌గంజ్, ఎన్‌కే కుంట వైపు వెళ్లాలి. వాహనాలను బయ్యా పార్కింగ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వద్ద పార్కింగ్ చేయాలి.
- ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు పురానాపూల్ నుంచి బహదూర్‌పురా వైపు వచ్చే ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర భారీ వాహనాలను పురానాపూల్ దర్వాజ నుంచి జియాగూడ, సిటీ కాలేజ్ వైపు మళ్లిస్తారు.
- శంషాబాద్, రాజేంద్రనగర్, మైలార్‌దేవ్‌పల్లి నుంచి బహదూర్‌పుర వైపు వెళ్లే భారీ వాహనాలను అరాంఘర్ చౌరస్తా వద్ద ఆయా రూట్లలో మళ్లిస్తారు.

హాకీ గ్రౌండ్.. మాసబ్‌ట్యాంక్

హాకీగ్రౌండ్, మాసబ్ ట్యాంక్ వద్ద జరిగే ప్రార్థనలు మాసబ్ ట్యాంక్ ఫ్లై ఓవర్ వరకు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఫ్లై ఓవర్ కింద నుంచి వాహనాలను అనుమతించరు. మెహిదీపట్నం, లక్డీకాపూల్ వైపు నుంచి వచ్చే వాహనాలు ఫ్లై ఓవర్ పైనుంచి మాత్రమే వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ ఉదయం 7 నుంచి 10 గంటల వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయి.

- మెహిదీపట్నం నుంచి రోడ్డు నం.1 బంజారాహిల్స్‌కు వచ్చే వాహనాలను మాసబ్‌ట్యాంక్ మీదుగా అనుమతించరు. ఈ వాహనాలు ఫ్లై ఓవర్ మీదుగా అయోధ్య జంక్షన్, ఖైరతాబాద్, తాజ్‌కృష్ణ రూట్‌లో వెళ్లాలి.
- లక్డీకాపూల్ నుంచి మాసబ్‌ట్యాంక్ మీదుగా 1/12 జంక్షన్ వైపు వెళ్లే వాహనాలను అయోధ్య జంక్షన్ వద్ద ఖైరతాబాద్ వైపు మళ్లిస్తారు.
- బంజారాహిల్స్ రోడ్డు నం.12, పంజాగుట్ట నుంచి మాసబ్ ట్యాంక్ వైపు వాహనాలను అనుమతించరు. వాహనాలను 1/12 జంక్షన్ నుంచి తాజ్ కృష్ణ మీదుగా ఖైరతాబాద్ వైపు మళ్లిస్తారు.
- వాహనదారులు డ్యూటీలో ఉన్న ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు. ఏదైనా అత్యవసరమైతే 9010203626 ట్రాఫిక్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని సీపీ సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328107

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-327882

MEANS OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

PLOT FOR SALE

★న్యూ గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్‌హౌస్ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే @ నార్కెట్‌పల్లి దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణంలో స్విమ్మింగ్‌పూల్, క్లబ్‌హౌస్, గోశాల సౌకర్యంతోపాటు ఎర్రచందనం, పండ్లమొక్కలు మరియు ఆర్గానిక్ కూరగాయలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. గజం: 2,199/-. సంప్ర: 9666695886. NT-327994

★పెద్దఅంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్టు, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేర, సింగరేణి కాలనీలో ప్లాట్లు కొనబడును/అమ్మబడును. No Brokers. 9553973999/6303049720. NT-311971

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328320

★ఇప్పుడే ఇల్లు కట్టుకుని ఉండే విధంగా లేదా రెంటుకు ఇచ్చుకునే అవకాశం All Devps.తో, బ్యాంకు లోన్‌తో, తక్కువ ధరలో ప్లాట్లు కలవు. ఉగాది పర్వదినం సందర్భంగా మొదటి 5 మందికి Kg. వెండి ఉచితం. సంప్ర: 6309771255. NT-328115

PLOT FOR SALE

★GBR గ్రూప్ వారి ఇబ్రహీంపట్నం టౌన్ 100 Ft. రోడ్ ఫేసింగ్, HMDA, RERA అప్రూవల్ కలిగిన విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. BDL, NSG, Cluster Park, BEL కంపెనీల దగ్గరలో All developmentsతో Bank Loan కలదు. Cell: 7075596445. NT-327979

★హైదరాబాద్‌కు అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న NH-65, విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ మెగా వెంచర్, అల్ డెవలప్‌మెంట్స్, Ready to Construction, Bank Loan Available. Ph: 9059616468, L.B.Nagar to 35 Km. only Site. NT-340412

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-311878

★రామోజీ ఫిల్మ్‌సిటీ దగ్గర, అబ్దుల్లాపూర్‌మెట్ X రోడ్, కావాడిపల్లి రోడ్‌లో HMDA లేఔట్ All Devps., Gated Community వెంచర్, ఇప్పుడే ఇల్లు కట్టుకోవచ్చు. బ్యాంక్ లోన్. సంప్ర: 7095344396. NT-319999

HMDA PLOTS

★వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-340401

FOR SALE

★Chance Properties for Sale in indresham Patancheru. Contact: 9110578569 NT-328446

WANTED

jobs Apply Now!

★కోఠిలోగల టిఫిన్ సెంటర్‌లో పని చేయుటకు హౌస్‌కీపింగ్ M/F కావలెను. సైదాబాద్, సాగర్ రింగ్ రోడ్, హయత్ నగర్‌లో ఆయాలు, వార్డు బాయ్స్, సెక్యూరిటీ గార్డ్స్, కొత్తపేటలో పేషెంట్ కేర్ కావలెను. 8374963797. NT-340413

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ చేయుటకు Executives (M) Insurance Agents, రిటైర్డ్ ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్ Any Business Persons, Students, Agents (పార్ట్/ఫుల్ టైమ్) కావలెను. Fixed Salaries, Commissions, Incentives & Foreign Trips. Ph: 7355469999 / 8143111155. NT-1215

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-311821-All

LEASE

★G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

CHANGE OF NAME

I, Md Zaveed Hussain S/o, Mohammed Zakir Hussain R/o 6-3-1240/45, M.smaqtha, Rajbhvan, Somajiguda, Hyd have changed my name to **Mohammed Zaveed Hussain** for all purposes. NT-10736

LOST PASSPORT

Mr. RAMAVARAPU GANGADHARA SASTRY, S/o. Late Agnihotra Sarma Ramavarapu, R/o. Flat No. A302, Aabharana Elite, Doctors Colony, Serilingampally, R.R. Dist., Hyd-19, T.S. I Lost My Original Passport No. B6893318, while I have taken xerox and returning home in Serilingampally. If anybody found, please **Contact: 9347648740.** NT-311977

★I, Vishnu Vardhan Reddy Singi reddy S/o. Venkat Reddy Singireddy, R/o. H.No: 4-337, Balapur Village and Mandal, R.R. Dist-05, T.S. I have lost my original Passport No. R6851642 (issued on 19/02/2018 and valid till 18/02/2028) while going to xerox shop in Balapur on 05/04/2024. If any body found pls Call to: 8008132393. NT-328447

PASSPORT LOST

★I, Vangapandu Rajendra Prasad S/o Vangapandu Rama Rao Naidu R/o P.No:669/A, Secretariat Hills, YSR Enclave, Manikonda, Hyderabad , lost my Passport No:- J7866640 while travelling by bus Puppalguda to Narsingi 18/03/2024 If any body found pls Call: 9100871206 NT-328119

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

డబ్బు కొట్టేసిన వ్యక్తి అరెస్టు

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 9: పెట్రోల్ బంక్ ఉద్యోగి నుంచి డబ్బు కొట్టేసిన వ్యక్తిని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేశారు. ఓయూ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ గ్యార జగన్ వివరాలను వెల్లడించారు. షాపూర్‌నగర్ నివాసి మహమ్మద్ సాబిల్ (33) ర్యాపిడో డ్రైవర్. మద్యం, ఆన్‌లైన్ బెట్టింగ్, చెడు అలవాట్లకు బానిసయ్యాడు. సాబిల్ సంపాదించే సొమ్ము అతడి అవసరాలకు సరిపోకపోవడంతో సులువుగా డబ్బు సంపాదించేందుకు ప్రణాళికలు రచించాడు. ఇందులో భాగంగా ఈ నెల 5న రాత్రి పదిన్నర గంటల సమయంలో మాణికేశ్వరీనగర్ సమీపంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో క్యాషియర్‌గా పనిచేసే సుమిత్‌రాయ్ వద్దకు బైక్‌పై వచ్చి.. తనకు అత్యవసరంగా రూ.20 వేలు అవసరం ఉన్నదని చెప్పాడు. తనకు రూ.20 వేలు ఆన్‌లైన్‌లో పంపిస్తే, అంత మొత్తం నగదు వెంటనే ఇచ్చేస్తానన్నాడు. దీంతో సుమిత్‌రాయ్ తన మొబైల్ నుంచి ఫోన్ పే ద్వారా సాబిల్ చెప్పిన నంబర్‌కు నగదు పంపించాడు. వెంటనే అక్కడి నుంచి తప్పించుకునేందుకు సాబిల్ ప్రయత్నించాడు. బైక్‌ను ఆపేందుకు సుమిత్ రాయ్ ప్రయత్నించి, కిందపడి గాయాలపాలయ్యాడు. సుమిత్ రాయ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. హబ్సిగూడలో అనుమానాస్పదంగా కనిపించిన సాబిల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, తప్పును ఒప్పుకోవడంతో అతడిని అరెస్టు చేశారు. సాబిల్ నుంచి రూ.20 వేల నగదుతో పాటు, బైక్, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఓయూ డివిజన్ ఏసీపీ గ్యార జగన్

ఇప్పటి వరకు 12.87 కోట్ల నగదు సీజ్!

సిటీబ్యూరో, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ) : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఇప్పటి వరకు రూ.12.87 కోట్ల మేర నగదును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. రూ.కోటి 86 లక్షల విలువజే ఇతర వస్తువులు, 19,798 లీటర్ల అక్రమ మద్యాన్ని కూడా పట్టుకున్నట్లు కమిషనర్ తెలిపారు. 146 కేసులు నమోదు చేసి, 140 మందిని అరెస్ట్ చేశామన్నారు. నగదు ఇతర వస్తువులపై 5 ఫిర్యాదులు రాగా, పరిశీలించి పరిష్కరించామన్నారు. నలుగురిపై ఎఫ్ఐఆర్‌లు కూడా నమోదు చేశారని, 29 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేశారని జిల్లా ఎన్నికల అధికారి, కమిషనర్ రోనాల్డ్‌రాస్ తెలిపారు.

హోర్డింగ్ కూలిపోయి ఇద్దరికి గాయాలు

ఎంపీఎం స్క్వేర్ మాల్ యాజమాన్యంపై కేసులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 9: హోర్డింగ్ కూలిపోవడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో బంజారాహిల్స్ రోడ్ నం. 1లోని ఎంపీఎం స్క్వేర్ మాల్ నిర్వాహకులపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో రెండు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. నాగార్జున సర్కిల్ వద్ద ఉన్న ఎంపీఎం స్క్వేర్ మాల్‌కు చెందిన ఓ హోర్డింగ్ సోమవారం రాత్రి 9.30 గంటల సమయంలో వచ్చిన పెనుగాలులకు కింద పడిపోయింది. అదే సమయంలో ఫుట్‌పాత్‌పై నడుచుకుంటూ వెళ్తున్న సూరజ్ కుమార్, పర్వేష్ అనే వ్యక్తులపై హోర్డింగ్ పడటంతో వారిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని నిమ్స్ ఆస్పత్రిలో చేర్చి.. చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలంటూ బాధితుల స్నేహితుడు భువల్ కుమార్ సోమవారం అర్ధరాత్రి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, హోర్డింగ్ ఏర్పాటులో సరైన జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమైన మాల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అడ్వర్టయిజింగ్ విభాగం ఏఈ అభిలాష్ ఫిర్యాదు చేయడంతో మరో కేసు నమోదైంది.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వీరంగం

కేసు నమోదు చేసిన పోలీసులు

బంజారాహిల్స్, ఏప్రిల్ 9: డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించడంతో పాటు వీరంగం సృష్టించిన వ్యక్తిపై ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో టోలీచౌకి ట్రాఫిక్ పోలీసులు స్థానికంగా ఉన్న ఇంటర్నేషనల్ స్కూల్ సమీపంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. అదే సమయంలో అటువైపు తెల్లాపూర్‌కు చెందిన శ్రీనివాస్‌రెడ్డి బైక్‌పై వచ్చాడు. అతడికి బ్రీత్ అనలైజర్ పరీక్షలు చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా అడ్డుకోవడంతో పాటు న్యూసెన్స్‌కు పాల్పడ్డాడు. సుమారు గంటపాటు ట్రాఫిక్ పోలీసులతో వాగ్వాదానికి దిగి.. నోటికి వచ్చినట్లు మాట్లాడాడు. ఎట్టకేలకు బ్రీత్ అనలైజర్ పరీక్షలు చేయగా.. 98 ఎంజీడీగా నమోదైంది. విధులకు ఆటంకం కలిగించడంతోపాటు న్యూసెన్స్‌కు పాల్పడిన శ్రీనివాస్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ ట్రాఫిక్ ఎస్ఐ ప్రేమ్‌రాజ్ ఇచ్చిన ఫిర్యాదుతో ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అనాథాశ్రమంలో బాలిక ఆత్మహత్య

దుండిగల్,ఏప్రిల్ 9: అనాథాశ్రమంలో అనుమానాస్పద స్థితిలో ఓ బాలిక ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. దుండిగల్ పోలీసుల కథనం ప్రకారం.. సూరారం కాలనీకి చెందిన నీలం సతీష్ కూతురు వైష్ణవి (13) దుండిగల్‌లోని స్ఫూర్తి ఫౌండేషన్ అనాథాశ్రమంలో ఉంటూ.. అక్కడే 6వ తరగతి చదువుతున్నది. బాలిక తండ్రి రెండేండ్ల కిందటే అనారోగ్యంతో మరణించగా, తల్లి చిన్నప్పుడే కుటుంబాన్ని విడిచి వెళ్లిపోయింది. దీంతో అనాథగా మారిన వైష్ణవిని తన మేనత్త చేరదీసి.. దుండిగల్‌లోని స్ఫూర్తి ఫౌండేషన్ అనాథాశ్రమంలో చేర్పించింది. అయితే, ఈ నెల 5న మేనత్త కూతురు పెండ్లి ఉండటంతో 3వ తేదీన సూరారం కాలనీకి వచ్చింది. తిరిగి సోమవారం (8వ తేదీన) మధ్యాహ్నం మేనత్త దంపతులు వైష్ణవిని ఆశ్రమంలో చేర్పించి, ఇంటికి వెళ్లిపోయారు. అయితే, ఆశ్రమంలో చేరిన కొద్ది సేపటికే వైష్ణవి తన గదిలో చున్నీతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. మేనత్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వైష్ణవి ఆత్మహత్యకు గల కారణాలు ఇంత వరకు తెలియరాలేదని పోలీసులు పేర్కొన్నారు.

ఆలుగడ్డ బావి వద్ద ఆర్‌యూబీ నిర్మాణ పనులు

30 రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 9 (నమస్తే తెలంగాణ): ఎంఎంటీఎస్ ఫేస్ ట్రాక్-2 ట్రాఫిక్ కనెక్టివిటీ పనులలో భాగంగా సీతాఫల్ మండి-లాలాగూడ మధ్యలో ఇన్నర్ రింగ్‌లోని ఆలుగడ్డబావి వద్ద ఆర్‌యుబీ 1బి(మెట్టుగూడ -చిలకలగూడ) నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీంతో 10వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు 30 రోజుల పాటు ఆర్‌యుబీ1ఏ నుంచి మాత్రమే ట్రాఫిక్‌ను అనుమతిస్తామని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. తార్నాక, లాలాగూడ వైపు నుంచి సికింద్రాబాద్‌కు సంగీత్ క్రాస్‌రోడ్డు మీదుగా వెళ్లే వాహన దారులు సీతాఫల్‌మండలి ఫ్లై ఓవర్‌ను వాడుకోవాలని, మల్కాజిగిరి, మీర్జాలగూడ, లాలాగూడ నుంచి సంగీత్ క్రాస్‌రోడ్స్ వెళ్లే వారు తుకారాంగేట్ ఆర్‌యుబీ, వెస్ట్‌మారేడ్‌పల్లి సెయింట్ జాన్ రోటరీ మీదుగా వెళ్లాలని సీపీ సూచించారు.

ఇంటి తాళాలు పగులగొట్టి..

11 తులాల బంగారం, 50 తులాల వెండి చోరీ

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 9: తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు పడి నగలు, నగదు ఎత్తుకుపోయారు. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పి.మధు కథనం ప్రకారం.. లక్ష్మీ గూడ నివాసి శర్మ ప్రైవేట్ ఉద్యోగి. కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. సోమవారం ఉదయం భార్యాభర్తలిద్దరు పనికి వెళ్లారు. శర్మ భార్య సాయంత్రం ఇంటికి వచ్చి చూడగా.. తాళం పగులగొట్టి ఉంది. ఇంటి లోనికి వెళ్లి చూడగా.. అల్మారాలోని బట్టలు చిందరవందరగా పడి ఉన్నాయి. వెంటనే అల్మారాలో దాచిన బంగారం, వెండి, నగదును పరిశీలించగా.. అవి కనిపించలేదు. దీంతో దొంగతనం జరిగిందని గ్రహించి.. మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. 11 తులాల బంగారం, 50 తులాల వెండితో పాటు నగదు పోయినట్టు గుర్తించారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నామని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

నిద్రించే స్థలం విషయంలో గొడవ.. హత్య

పహాడీషరీఫ్, ఏప్రిల్ 9: నిద్రించే స్థలం విషయంలో తెలెత్తిన వివాదం హత్యకు దారి తీసింది. పహాడీషరీఫ్ పోలీసుల కథనం ప్రకారం.. కామ్‌సింగ్ (40) క్యాటరింగ్ కార్మికుడు. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో ఉన్న పోచమ్మ గుడి ఆవరణలో సోమవారం రాత్రి నిద్రించాడు. ఆటోడ్రైవర్ నవంత్ (40) అక్కడే నిద్రించేందుకు వచ్చి స్థలం విషయంలో కామ్‌సింగ్‌తో గొడవపడ్డాడు. కోపంతో కర్రతో దాడిచేయడంతోకామ్‌సింగ్ చనిపోయాడు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

తలసాని చేతుల మీదుగా నేడు ఉచిత మధ్యాహ్న మిత భోజనం

అమీర్‌పేట్, ఏప్రిల్ 9 : సేవా దృక్పథం కలిగిన వయోధికులతో కలిసి రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి డి.పార్థసారథి 2011లో ప్రారంభించిన మధ్యాహ్నం మిత భోజన శిబిరం నిరంతరాయంగా కొనసాగుతోంది. గత 13 ఏండ్లుగా బీకేగూడలోని మున్సిపల్ వార్డు కార్యాలయం రోడ్డులో నిర్వహిస్తున్న ఈ శిబిరం ప్రతి ఏడాది ఏప్రిల్‌లో ఉగాది రోజున ప్రారంభమై.. జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వరకు దాదాపు 50 రోజులకు పైగా కొనసాగుతుంది. ఏడు పదుల వయసు దాటుతున్న వయోధికులంతా కలిసి డి.పార్థసారథి నేతృత్వంలో ఈ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మండుతున్న ఎండలను సైతం ఖాతరు చేయకుండా తమవంతు సేవలందిస్తున్నారు. ఈ శిబిరాన్ని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ బుధవారం ప్రారంభించనున్నారు. ఈ శిబిరం ద్వారా అందించే చక్కటి భోజనం, మజ్జిగ, మంచినీటితో దాదాపు 300 నుంచి 350 మంది బాటసారులు సేదదీరుతారు.

దాతల చేయూతతో..

శ్రీనివాస సమాజ సేవా చారిటబుల్ ట్రస్ట్ వేదిక ద్వారా వయోధికులమంతా కలిసి నిర్వహిస్తున్న ఈ ఉచిత మిత భోజన సేవకు దాతల నుంచి అందుతున్న చేయూత మరువలేనిదని ట్రస్ట్ ప్రముఖులు రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి డి.పార్థసారథి తెలిపారు. 53 రోజుల పాటు నిర్వహించే ఈ శిబిరంలో ప్రతిరోజు దాతలు తమవంతు చేయూతనందిస్తున్నారని, చల్లటి మంచినీటితో పాటు ఈ మెనూలో సాంబార్ రైస్, జీరా రైస్, పెరుగన్నం, ఒక అరటి పండు, చల్లటి మజ్జిగ, కారా బూంది, స్వీటు ఉంటాయన్నారు. మండుటెండల్లో రోడ్లపై రాకపోకలు సాగించే వారికి ఈ మధ్యాహ్న మిత భోజన శిబిరం ఎంతో స్వాంతన చేకూరుస్తుందన్నారు. ఈ శిబిరాన్ని విజయవంతం చేసేందుకు ముందుకు వస్తున్న వయోధికుల సేవా భావం మరువలేనిదని తెలిపారు.